# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-10-2023** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు, సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.**
2. **ఉజ్వల పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్‌పై ఇచ్చే రాయితీని కేంద్ర ప్రభుత్వం వంద రూపాయలు పెంచింది.**
3. **ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందజేస్తుందని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.**
4. **తెలంగాణాలో 3 కోట్ల17 లక్షల 17 వేల 389 ఓట్లతో ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది.**
5. **చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన పతకాల సంఖ్య 81కి చేరింది.**

==========================

తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన డిల్లీలో నిన్న కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. అనంతరం పలువురు కేంద్ర మంత్రులు పాత్రికేయులకు సమావేశ వివరాలు తెలియచేశారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం దాదాపు 889 కోట్ల రూపాయల వ్యయంతో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రైబ్యునల్ కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొంటూ.....

.......వాయిస్.....25 సెకన్లు

కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్ పై ఇచ్చే రాయితీని వంద రూపాయలు పెంచుతూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ప్రస్తుతం ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్‌పై 200 రూపాయల చొప్పున రాయితీ ఇస్తుండగా..

తాజాగా దాన్ని 300లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరిస్తూ....

.......వాయిస్........20 సెకన్లు

---

ప్రధానమంత్రి స్వనిధి పథకం 50 లక్షల మంది లబ్ధిదారుల మైలురాయిని దాటడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌కు ప్రధాన మంత్రి ఈ మేరకు స్పందిస్తూ ప్రధానమంత్రి స్వనిధి పథకం వీధి వ్యాపారుల జీవితాలను సులభతరం చేయడమే కాకుండా, వారు గౌరవంగా జీవించే అవకాశాన్ని కూడా కల్పించిందని అన్నారు.

---

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి ఈరోజు ఉదయం డిల్లీ బయలు దేరి వెడుతున్నారు. దేశంలో వామ పక్ష తీవ్ర వాదం అంశంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈరోజు నిర్వహించే సమావేశంలో ఆయన పాల్గొంటారు. రేపు కూడా ఢిల్లీలో పర్యటించే ముఖ్యమంత్రి ...ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ...., కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా లతో సమావేశమై .... రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది.

---

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందజేస్తుందని ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి వర్చువల్‌గా నిన్న రాష్ట్రంలో పలు ఆహార శుద్ధి పరిశ్రమలకు ఆయన నిన్న శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి... మొత్తం 13 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 2 వేల 851 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రానున్నాయని ...., 6 వేల 705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. పారిశ్రామికవేత్తలతో అధికారులు సమన్వయంతో వ్యవహరించి అన్ని వేళలా అందుబాటులో ఉంటారని జగన్ మోహన రెడ్డి పేర్కొంటూ.....

.......వాయిస్......30 సెకన్లు

---

తెలంగాణాలో ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. 22 లక్షల 2 వేల 168 ఓట్లను తొలగించినట్లు తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం 3 కోట్ల17 లక్షల 17 వేల 389 ఓట్లు ఉండగా....వీటిలో ఒక కోటీ 58 లక్షల 43 వేల 339 మంది మహిళా ఓటర్లు, ఒక కోటీ 58 లక్షల 71 వేల 493 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం ఓటర్లలో 2 వేల 557 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా, 15 వేల 338 మంది సర్వీస్ ఓటర్లు, 2 వేల780 మంది ఓవర్సీస్ ఓటర్లు ఉన్నట్లు ఓటర్ల జాబితాలో పేర్కొన్నారు.

---

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీ. ఐ.డీ కస్టడీ పిటిషన్ లపై విజయవాడ ఏ.సీ.బీ కోర్టులో విచారణ ఈ రోజుకి వాయిదా

పడింది. ఇరు పక్షాల న్యాయ వాదుల వాదనలు విన్న ఏ.సీ.బీ కోర్టు న్యాయమూర్తి విచారణను ఈ రోజుకీ వాయిదా వేశారు.

ఇలాఉండగా .... స్కిల్ డెవలప్మెంట్ కేసులో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందస్తు బెయిల్‌ను రాష్ట్ర హైకోర్టు కోర్టు ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించింది. మరొక వైపు....... ఢిల్లీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వస్తున్న లోకేష్, తూర్పు గోదావరి జిల్లా రాజ మహేంద్ర వరం కేంద్ర కారాగారంలో వున్న ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతో ఈరోజు ములాఖత్ అవుతారు.

-------------------------

విద్యార్థులను భావి పౌరులుగా తీర్చి దిద్దే గురువులను పూజిస్తూ ఈరోజు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఐక్య రాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో ....1994 సంవత్సరంలో అక్టోబర్ 5వ తేదీని ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుండి ప్రతి ఏటా అక్టోబర్ 5వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇలా ఉండగా....భారత దేశంలో సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడి పోతోందని జన సేన పార్టీ అధ్యక్షులు కె. పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. వారాహి యాత్రలో భాగంగా కృష్ణా జిల్లా పెడన పట్టణంలో నిన్న జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ .... ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత డీఎస్సీ కావాలని కోరుతున్నారని ...., యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లు నిర్మించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పవన్ కళ్యాణ్ అన్నారు.

-------------------------

దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు పేర్కొన్నారు.నిర్మల్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మరో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి ఆయన నిన్న ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దివాలాపూర్ మండలం గుండంపెల్లి వద్ద 714 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి ఎత్తిపోతలను మంత్రి ప్రారంభించారు.

-------------------------

చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు వరుసగా పతకాలు లభిస్తున్నాయి. తాజాగా పురుషుల 400 మీటర్ల రిలేలో బంగారు పతకం దక్కగా, ఇదే విభాగం మహిళల రిలేలో రజత పతకం దక్కింది. ఇక 35 కిలోమీటర్ల రేసు వాక్ మిక్సడ్ టీమ్స్ ఫైనల్‌లో భారత్ కాంస్యం గెలుచుకుంది. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా పసిడి పతకం సాధించాడు. మరో జావెలిన్ త్రోయర్ కిషోర్ కుమార్ జెనా రజత పతకం నెగ్గాడు. దీంతో ఇప్పటి వరకు భారత్ సాధించిన పతకాల సంఖ్య 81కి చేరింది. అందులో 18 బంగారు పతకాలు, 31 రజత, 32 కాంస్య పతకాలు ఉన్నాయి.

====================